
# జాతీయ కబడ్డీ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

**హాలియా,మార్చి25(ప్రజా జ్యోతి)** జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు హాలియా మున్సిపాలిటీలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి యం.పవన్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొదాల రవీందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి నెలలో వికారాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికై ప్రతిభ కనబరిచి ఈనెల 27 నుంచి 31 వరకు బీహార్ రాష్ట్రంలోని గయలో జరగబోయే 34వ సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్ కు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు,వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్ కరీం,పిఈటి ఆవుల చంద్ర శేఖర్,ఉపాధ్యాయులు అభినందించారు.జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి ఆటలో రాణించి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆశాభావం వ్యక్తపరిచారు.



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 26 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10


## రబీ ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు

# సంపూర్ణ సహకారం అందించాలి

- రైస్ మిల్లర్ల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సానుకూలతతో ఉంటుంది
- రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్టర్ లను సరిగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- రబీ ధాన్యం కొనుగోలు పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమావేశం



నల్గొండ మార్చి 25(ప్రజాజ్యోతి ప్రతినిధి): రబీ ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలు పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్ల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సానుకూలతతో ఉంటుందని, ముఖ్యంగా పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపు, పాత గన్ని బ్యాగుల సమస్య, ఎఫ్ సి ఐ , 67% ఈల్డింగ్ వంటి సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇందులో భాగంగా గడిచిన అక్టోబర్ నుండి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1400 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. తక్కిన బిల్లులను ప్రభుత్వం దశలవారీగా చెల్లిస్తోందని అప్పటివరకు వేచి ఉండాలని కోరారు. పాత గన్ని బ్యాగులకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని, ఇందుకుగాను రైస్ మిల్లుల వారిగా పాతగన్నీ బ్యాగుల సమాచారాన్ని సేకరించాలని ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల ఆధికారిని ఆదేశించారు. రైస్ మిల్లర్లు వివరాలు 6లో..

## ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం ముఠా అరెస్టు

- లారీ, 2 బొలెరో వాహనాలు, 74 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం
- అక్రమ దందాలకు పాల్పడితే రౌడీ షీట్ పి డి యాక్ట్ నమోదు చేస్తా
- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

వివరాలు 3లో..



## వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి



- ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి
- పన్నుల వసూలు వేగవంతం చేయాలి
- జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి

వివరాలు 3లో..



## ముఖ్యమంత్రి సభకి ముమ్మర ఏర్పాట్లు

### -సభా స్థలిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

హుజూర్ నగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ పట్టణంలో ఉగాది పర్వదినాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సభా జరిగే ప్రాంగణం పరిశీలిస్తూ హెలిప్యాడ్ దిగే వద్ద విద్యుత్ స్తంబాలు తొలగించి ఆ లైన్ లో ఉన్నా విద్యుత్ సరఫరాను వేరే రూట్ లో సరఫరా చేయాలని , హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు అప్రోచ్ రోడ్డును వేయాలని, బారికేడ్లు నిర్మించాలని వివరాలు 2లో..

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయం

**- రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటిన పొట్ట జగన్మోహన్ రావు**



**కోదాడ టౌన్ ,మార్చి 25 (ప్రజా జ్యోతి):** రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటిన విశ్రాంత ఉపాధ్యాయుడు, పౌరాణిక రంగస్థలం నటుడు, విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్ట జగన్మోహన్ రావు ను శ్రీమన్నారాయణ కాలనీ రచ్చబండ సభ్యులు మంగళవారం అభినందించారు. కోదాడలో జరిగిన రాష్ట్రస్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాహిత్య సంస్కృతిక పోటీలలో పద్యాల పోటీల విభాగంలో జగన్మోహన్ రావు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల శ్రీమన్నారాయణ కాలనీ రచ్చబండ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలుపి వారిని ఘనంగా సన్మానించారు. మునుముందు జరిగే క్రీడా పోటీల్లో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వీరయ్య, మట్టపల్లి రావు, కస్తూరి రాములు, కేతిరెడ్డి రామిరెడ్డి, బెల్లంకొండ గోవర్ధన్, రామినేని సత్యనారాయణ, చామర్తి బ్రహ్మం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, డోర్నిస్,నక్క చంద్రం, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కరించాలంటూ...!

**- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి**



**మిర్యాలగూడ, మార్చి 25,( ప్రజాజ్యోతి ):** రాజు యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే వారి సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగతంలో 2017-2018 లో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ కారొ ్పరేషన్ ద్వారా స్వయం ఉపాధికి దరఖాస్తు చేసుకున్నవారు ప్రస్తుతం వీరు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రయత్నిస్తే ఆల్రెడీ అప్లైడ్ అని చూపుతుందని దీనిని సవరించి వారి సమస్య పరిష్కరించాలని కోరారు. గతంలో దరఖాస్తుదారులు నమోదు చేసిన వివరా లను అధికారులు తొలగిం చకపోవడం వల్ల ఆల్రెడీ అప్లైడ్ అనే సమస్య వస్తుందని దీనివల్ల నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నా రని, కొత్త దరఖాస్తులు స్వీకరించని పక్షంలో లబ్ధిదారులు గతంలో చేసిన దరఖాస్తులనైనా పరిగణలోకి తీసుకోవాలని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం జాతీయ అధ్యక్షు డు కనకాల శ్యామ్ ఉన్నా రు.

# శ్రీ చెన్నకేషవ దేవస్థానం పాలకవర్గం ఘన సన్మానం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 25 (ప్రజాజ్యోతి)**మున్సిపాలిటీలోని ముక్తపుర్ గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ చెన్నకేషవ దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు సహకరించిన దాతలకు దేవస్థానం శాలువతో మెమోంటోతో ఘనంగా సన్మానించారు. వారిలో లక్ష డప్పులు వెల గొంతులు పట్టణ అధ్యక్షుడు కొండమడుగు మల్లేష్ దంపతులను దేవస్థానం పాలకవర్గం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్లు దేవిగారి ధనుంజయ మన్నే దానయ్య పోతగాళ్ల రవి కొండమడుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభకి ముమ్మర ఏర్పాట్లు

**-సభా స్థలిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**







**హుజూర్ నగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి):** హుజూర్ నగర్ పట్టణంలో ఉగాది పర్వదినాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ సభా జరిగే ప్రాంగణం పరిశీలిస్తూ హెలిప్యాడ్ దిగే వద్ద విద్యుత్ స్టంబాలు తొలగించి ఆ లైన్ లో ఉన్నా విద్యుత్ సరఫరాను వేరే రూట్ లో సరఫరా చేయాలని , హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు ఆప్రోచ్ రోడ్డును వేయాలని, బారికేడ్లు నిర్మించాలని తెలిపారు.విఐపి, అధికారుల పార్కింగ్ లను పరిశీలించారు. హెలిప్యాడ్ ను, ఆప్రోచ్ రోడ్లు 27 వ తారీఖు సాయంత్రం లోపు పూర్తి చేయాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్య లేకుండా పలు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. పార్కింగ్ స్థలాలకి వెళ్లే రోడ్లలో గుంటలు పూడ్చి, రోలింగ్ ద్వారా చదును చేయాలని, దారి పొడువునా ఏమైనా చెట్ల కొమ్మలు అడ్డు వస్తే తొలగించాలని, పార్కింగ్ లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి పార్కింగ్ లో రెండు దారులు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు. అనంతరం హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్, పార్కింగ్, వి ఐ పిలకు ప్రోటోకాల్, సభవేదిక వద్ద తహసీల్దార్ లకి ఇంచార్జి విధులు కేటాయించామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎండకాలం కాబట్టి ప్రజలకోసం చల్లని త్రాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలని ప్రతి సెక్టార్ కి ఎంపిడిఓ /ఎంపిఓ ఇంచార్జి గా ఉంటూ పంచాయతీ సెక్రటరీలను సపోర్ట్ గా ఉంచుకుంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో సభకు వచ్చిన ప్రజలకి త్రాగునీరు, మజ్జిగ అందజేయాలని తెలిపారు. అధికారులు ఐడి కార్డులు ధరించాలన్నారు. సమాచార శాఖ ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ లు శ్రీనివాసులు, సూర్యనారాయణ, తహసీల్దార్లు నాగార్జున రెడ్డి, కమలాకర్, మంగా, జ్యోతి, కవిత, సైదులు, సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆన్ లైన్ బెట్టింగ్ కు బానిస కావొద్దు

**- తల్లిదండ్రులు పిల్లల కదలికలపై నిఘా పెట్టాలి**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి**



**రామన్నపేట మార్చి 25 ప్రజా జ్యోతి**మండల యువత,విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజి రెడ్డి అన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని కోరారు.తల్లిదండ్రులు పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలు నిరాశలు చేయవద్దని తెలిపారు.యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రుల,పెద్దల గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు. పిల్లలు ఉన్నత శిఖరాలలో కూర్చున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందని తెలిపారు.

# న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను ఖండిస్తూ విధుల బహిష్కరణ



**హుజూర్ నగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి):** హైదరాబాదులో తోటి న్యాయవాది ఇజ్రాయిల్ దారుణ హత్యను ఖండిస్తూ మంగళవారం హుజూర్ నగర్ కోర్టులోని న్యాయవాదులు విధులను బహిష్కరించి న్యాయస్థానం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని, వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విచక్షణారహితంగా న్యాయవాది హత్యకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత అసెంబ్లీ సెషన్ లో న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అంతకుముందు బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, శ్రీనివాసుల రవికుమార్, విజికే మూర్తి, చనగాని యాదగిరి, కొట్టు సురేష్, వట్టికూటి అంజయ్య, కమతం నాగార్జున, పాలేటి శ్రీనివాసరావు, వెంకటేష్ నాయక్, గోట్టే ప్రశాంత్ యాదవ్, చక్రాల వెంకటేశ్వర్లు, కుక్కడపు సైదులు, మీసాల అంజయ్య, పిడమర్తి చంద్రయ్య, వెంకయ్య, వెంకట్ రెడ్డి, అడవి రాముడు, మోహన్, నాగ భాష, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం ముఠా సభ్యుల అరెస్టు

***- లారీ, 2 బొలెరో వాహనాలు, 74 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం***

***- అక్రమ దందాలకు పాల్పడితే రౌడీ షీట్ పి డి యాక్ట్ నమోదు చేస్తా***

***- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి రాజశేఖర్ రాజు***



**మిర్యాలగూడ, మార్చి 25,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని ఆంధ్రకు తరలిస్తున్న ముఠా సభ్యులను, ఒక లారీ 2బొలోరాలు, 74 క్వింటాళ్ల బియ్యాన్ని అదుపులోకి తీసుకున్నట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు మంగళవారంవెల్లడించారు. స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శివారులో రూరల్ పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండ గా, ఒక లారీ, బొలెరో వాహనంఅనుమానాస్పదంగా నిలిచి ఉండటంతో తనిఖీ చేసేందుకు వస్తున్న పోలీసులను చూసి నిందితుల పారిపోగా డ్రైవర్ దేవరకొండ అమ్మోరును పట్టుకొని, వాహనాలు పరిశీలించగా 66 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉండటంతో వాహనాలను స్టేషన్ కు తరలించి విచారించగా పల్నాడు జిల్లా దాచేపల్లికి చెందిన మందపాటి నరసింహారావు, మందపాటి నరేందర్, మాదినేటి చంద్రశేఖర్, అప్పారావుల ఆధ్వర్యంలో తెలంగాణలో పలు ప్రాంతాలలో తక్కువ రేటుకు బియ్యం కొనుగోలు చేసి పిడుగురాళ్లలోని కోళ్ల ఫారాలకు, కృష్ణపట్నం పోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తూ అక్రమ దందా కొనసాగిస్తున్నారని తెలిపారన్నారు. ఈ కేసులో చంద్రశేఖర్ నరేందర్ లను అదుపులోకి తీసుకోగా మిగిలిన నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. మరొక సంఘటనలో





నాగార్జునసాగర్ సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద ఈనెల 21న అనుమానాస్పదంగా వస్తున్న బొలెరో వాహనాన్ని పాప ఎందుకు ప్రయత్నించగా భారీ కేడ్లను ధ్వంసం చేస్తూ పారిపోయేందుకు ప్రయత్నించడంతో పట్టుబడి చేసి అందులో ఉన్న నిందితులు పల్నాడు జిల్లాకు రెంటచింతలకు చెందిన నెమలి నాగిరెడ్డి, మధు లను అందులోకి తీసుకొని వాహనాన్ని పరిశీలించగా, 22 బస్తాలలో 8 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉండటంతో స్టేషన్ కు తరలించి లోతుగా విచారణ చేపట్టగా రెంటచింతలకు చెందిన నారాయణ, ఓంకార్ రెడ్డి, అనుముల మండలం చలకుర్తి కి చెందిన సైదిరెడ్డి, నెల్లికల్ కు చెందిన శ్రీధర్ రెడ్డి లు ముఠాగా ఏర్పడి పిడిఎస్ బియ్యం దందా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ రెండు సంఘటనలను చాకచక్యంగా చేదించిన మిర్యాలగూడ రూరల్ సీఐ పి. నాగ దుర్గాప్రసాద్, సాగర్ సిఐ బీసన్న, ఎస్సైలు లక్ష్మయ్య, సంపత్, ఏఎస్ఐ గురునాథం, సిబ్బంది సురేష్,నాగేంద్ర,జావీద్, సతీష్ బాబు, నరసింహ లను ప్రత్యేకంగా అభినందించారు.

**అక్రమ దందాకు పాలు పడితే రౌడీషీట్ పిడిఎఫ్ నమోదు చేస్తాం :-**

పిడిఎస్ బియ్యం అక్రమ దందాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని, రౌడీ షీట్,పిడి యాక్ట్ నమోదు చేస్తామని డిఎస్పీకే రాజశేఖర్ రాజు హెచ్చరించారు. అక్రమ దందాను కట్టడి చేస్తున్నప్పటికీ కేటుగాళ్లు ప్రజా రవాణా వాహనాలను వినియోగించుకొని పోలీసుల కళ్ళు కప్పి అక్రమ దందాలకు పాల్పడుతున్నారని అన్నారు. అక్రమ దందాలపై నిరంతరం పోలీస్ నిఘా ఏర్పాటు చేసి అణచివేస్తామని హెచ్చరించారు.

## వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

**- ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి**

**- పన్నుల వసూలు వేగవంతం చేయాలి**

**- జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి**



**మిర్యాలగూడ, మార్చి 25,( ప్రజాజ్యోతి ):** వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి. మంగళవారం మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శు లతో, ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఎపియం లతో వేసవికాలం లో త్రాగునీటి సరఫరా, ఉపాధి హామీ పనులు, ప్రాపర్టీ టాక్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ మే నెలలో త్రాగునీటికీ ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా ప్రజలకు అందించాలని తెలియజేసినారు. నీటిని వృధా చేయకూడదని తెలిపారు పశువులను, వాహనములు కడుగుటకు మిషన్ భగీరథ నీళ్లు ఉపయోగించరాదని తెలిపినారు. గ్రామాలలో వీధి నల్లాలకు ఆన్ ఆఫ్ బిగించాలని తెలిపినారు. నీటి కరువు వచ్చే సూచనలున్న గ్రామాలలో రైతుల నుండి వ్యవసాయ అద్దె బోర్లు స్వీకరించుటకు సిద్ధం చేసుకోవాలని తెలిపినారు. జిల్లా కలెక్టర్ గారు త్రాగునీటి నిర్వహణకు మిర్యాలగూడ మండలం యందు 30 గ్రామములలో డిఎంఎఫ్టి గ్రాంట్ నుండి 21.50 లక్షలతో మంజూరు చేసిన పనులు వేగవంతంగా పూర్తి చేసి గ్రామాలలో నీటికి ఇబ్బంది లేకుండా ప్రజలకు త్రాగునీరు సరఫరా అందించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపినారు. ఉపాధి హామీ పనులు కేవలం ఎనిమిది గ్రామాలలో మాత్రమే నిర్వహిస్తున్నారని వరి కోతలు పూర్తి అయిన తర్వాత ఉపాధి హామీ పనుల్లో కూలీల శాతం పెంచాలని టెక్నికల్ అసిస్టెంట్లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపినారు. అన్ని గ్రామ పంచాయతీ నర్సరీలలో మొక్కలు టార్గెట్ ప్రకారంగా పెంచాలని తెలిపినారు. ప్రాపర్టీ టాక్స్ 92 శాతం వసూలు చేసినారని మిగిలిన ట్యాక్స్ 31.03.2025 వరకు వసూలు చేసి ఆన్లైన్ చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేషగిరి శర్మ ఎంపీడీవో, రాఘవరావు డివిజనల్ పంచాయతీ అధికారి, రమేష్ మండల పంచాయతీ అధికారి, వెంకట్ రెడ్డి డిప్యూటీ ఈఈ, ఉమామహేశ్వరి ఏఈ ఆర్డబ్ల్యూఎస్, వరలక్ష్మి ఏఈ పంచాయతీ రాజ్, సింధు, సుస్మిత ఏఈ గ్రిడ్, కళావతి ఏపీవో పాల్గొన్నారు.



## న్యాయవాదులు ఇజ్రాయిల్ హత్య,గడ్డం యాదగిరి లకు సంతాపంగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**రామన్నపేట మార్చి 25 ప్రజా జ్యోతి.** అతి కిరాతకంగా దుండగుల చే హత్యగావించబడిన ఇజ్రాయిల్ హత్యను నిరసిస్తూ, గడ్డం యాదగిరి రామన్నపేట బార్ అసోసియేషన్ సభ్యులు గుండెపోటుతో మరణించడం జరిగింది వీరిద్దరి ఈ సంతాప సూచికంగా రామన్నపేట కోర్టు లో విధులు బహిష్కరించి సంతాపాన్ని నిరసనను వ్యక్తం చేయడం జరిగింది అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ మాట్లాడుతూ హత్యలు దాడులతో సమస్య పరిష్కారం కాదని చట్టాల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు యాదగిరి స్వామి యాపాలకృష్ణారెడ్డి కంపాటి యాదగి రి, జింకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, డేవిడ్ పాల్వంచ జగతయ్య నకిరేకంటి మొగులయ్య, మామిడి వెంకట్ రెడ్డి. యాదాసు యాదయ్య ,సత్తయ్య, ఎల్ల శ్రీశైలం ,సంగిశెట్టి బాలరాజు, నోముల స్వామి, దినేష్ , కునూరు శ్రీనివాస్, జినుకల సాయి, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై అజయ్ కుమార్...



**నడిగూడెం ,మార్చి 25 ,ప్రజా జ్యోతి:** మండలంలోని స్థానిక మోడల్ స్కూల్, కరివిరాల నందు “సైబర్ నేరాలు” పై అవగాహన సదస్సు జరిగింది. దీనికి పోలీస్ డిపార్ట్ మెంటు తరపున ఎస్సై అజయ్ కుమార్ , ఏఎస్ఐ మల్సూర్ , పోలీసు సిబ్బంది, ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సదస్సుని ప్రారంభించిన ఎస్సై మాట్లాడుతూ, నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై విస్తృతమైన అవగాహన కల్పించారు. విద్యార్థులకు అత్యవసర ఫోన్ నంబర్లు గురించి వివరించారు. ఆడపిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం గురించి విపులంగా వివరించారు.

## మహనీయుల జయంతి సందర్భంగా విగ్రహాల చుట్టు మరమ్మతులు చేపట్టి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి.బర్రె జహంగీర్



**భువనగిరి,మార్చ్ 25 (ప్రజాజ్యోతి)** మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మహనీయుల విగ్రహాల చుట్టు పరిసరాల్లను పరిశుభ్రంగా ఉంచి మరమ్మతులను పాటించాలని మున్సిపల్ కమీషనర్ రామలింగం ను బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ కోరారు.మంగళవారం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు, దళిత బహుజన సంఘాల నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి తోపాటు,14న డాక్టర్ బీఅర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నారని మహనీయుల విగ్రహాల వద్ద మరమ్మతులు చేపట్టి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసి పరిశుభ్రత పాటించేలా చూడాలని కోరారు.జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఈసందర్భంగా ఆయన అన్నారు ఆయన వెంట మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ,సిరిపంగ శివలింగం,ఇటికల దేవేందర్ మాదిగ,డాకురి ప్రకాష్, నాగారం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ సీట్లు సాధించిన విద్యార్థుల కు సన్మానం.....



**మోతె మార్చి 25 (ప్రజా జ్యోతి):** మోతె మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లోని చదువుతున్న విద్యార్థులు ఎస్.కె ఆశ్రీన్, పి విరాట్ కుమారులు, మంగళవారం ప్రకటించిన నవోదయ ఫలితాల్లో సీట్లు సాధించడంతో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం వారిని సన్మానించారు. అనంతరం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ నాగేశ్వరరావు మాట్లాడుతూ..... మిగతా పిల్లలు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని చదవడంతో పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు ల తో పాటు మంచి గుర్తింపు వస్తుందన్నాడు . ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పాఠశాల చైర్మన్ ఇండ్ల ధనమూర్తి, డైరెక్టర్ అనిల్, పిల్లలను సన్మానించి అభినందించారు.

## మంత్రి వర్గ విస్తరణలో బంజారాలకు అవకాశం కల్పించాలి...!

### - బంజారా ఉద్యోగుల సంఘం డిమాండ్



**మిర్యాలగూడ, మార్చి 25,( ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో విస్తరించనున్న మంత్రి వర్గ విస్తరణలో బంజారాలకు అవకాశం కల్పించాలని బంజారా సంఘం,బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ పాల్గొని మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో బంజారాల 10 శాతం వున్నారన్నారు. ఒక్క శాతం కూడా లేని గిరిజనుల్లోని ఇతర కులాల వారికి అవకాశం కల్పించి 10 శాతం వున్న బంజారాలను విస్మరించడం తగదన్నారు.రాష్ట్రంలో 38 లక్షల మంది బంజారాలు వున్నాంని వారి ప్రాతి నిధ్యం కోసం అధికార పార్టీ లో వున్న సీనియర్లకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారు. ముఖ్యంగా దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలు నాయక్,డోర్నకల్ ఎంఎల్ఏ,ప్రభుత్వ విప్ రాంచందర్నాయ క్,సీనియర్ ఎంఎలఏలు నెహ్రూ నాయక్, ఎంఎల్సి కేతావత్ శంకర్ నాయక్ లలోఒకరికి మంత్రి వర్గ కూర్పులో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. బంజారాలు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వున్నారని, ప్రస్తుత మంత్రిమ ండలిలో బంజారలకు ప్రాతినిధ్యం లేకపోవడంబాధాకరమన్నారు.దీంతో బంజారా లు ఏడాదిన్నర కాలం నుండి ప్రభుత్వంపై అసంతృప్తితో వున్నట్లు చెప్పారు. రాష్ట్ర మంత్రి మండలి విస్తరణపై కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్, ఖర్గే, కేసీ వేణుగోపాల్ లు దృష్టి సారించి బంజారాలకు చోటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.లేని పక్షంలో బంజారాలు పార్టీకి దూర అయ్యే అవకాశాలు ఉన్నాయనిచెప్పారు.సమావేశంలో బంజారా సంఘం , ఉద్యోగుల సంఘం నాయకులు మాన్య నాయక్, మాతృ నాయక్ సీతారాం నాయక్,నాని నాయక్ ఉషా, లాలునాయక్, బాలునాయక్, మక్లా నాయక్, సైదానాయక్, జామ్లా నాయక్,రమేష్ నాయక్,లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విఓఏ ల ముందస్తు అరెస్ట్



**ఆత్మకూర్ ఎం మార్చి 25(ప్రజా జ్యోతి)**గ్రామ సంఘం సహాయకుల (విఓఏ) సమస్యల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో హైదరాబాద్ తరలివెళ్లకుండా వెళ్లకుండా వివోఏ లను ఆత్మకూర్ ఎం పోలీసులు వారిని ముందస్తు అరెస్ట్ చేయడం చేయడం జరిగింది.అరెస్ట్ అయిన వారిలో వివోఏ ల సంఘం నాయకులు వేముల నర్సింహ్మా, మొలుగురి శిరీష,తవిటి స్వప్న, పాశం శ్యామల లు ఉన్నారు.

## నవోదయ సీట్లు సాధించిన విద్యార్థుల కు సన్మానం.....



**మోతె మార్చి 25 (ప్రజా జ్యోతి):** మోతె మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లోని చదువుతున్న విద్యార్థులు ఎస్.కె ఆశ్రీన్, పి విరాట్ కుమారులు, మంగళవారం ప్రకటించిన నవోదయ ఫలితాల్లో రెండు సీట్లు సాధించడంతో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం వారిని సన్మానించారు. అనంతరం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ నాగేశ్వరరావు మాట్లాడుతూ..... మిగతా పిల్లలు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని చదవడం ద్వారానే పాఠశాలకు పేరు ప్రఖ్యాతలతో పాటు మంచి గుర్తింపు వస్తుందన్నాడు . ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పాఠశాల చైర్మన్ ఇండ్ల ధనమూర్తి, డైరెక్టర్ అనిల్,ఉపాధ్యాయులు, పిల్లలను సన్మానించి అభినందించారు.

## చిన్నారి కార్తికేయ చెస్ లో వరల్డ్ రికార్డు సాధించడం మిర్యాలగూడకే గర్వకారణం

### చెస్ గ్రాండ్ మాస్టర్ గా కార్తికేయ ఎదగాలి కోచ్ మాశెట్టి దివ్యశ్రీ, తల్లిదండ్రులను అభినందించిన ఎమ్మెల్యే బి ఎల్ అర్







**మిర్యాలగూడ,మార్చి25, ( ప్రజాజ్యోతి ):** పట్టణానికి చెందిన చిన్నారి గుండా కార్తీకేయ చదరంగం లో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం మన మిర్యాలగూడ నియోజక వర్గానికే గర్వకారణం అన్నారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాస్టర్ గుండా కార్తికేయ, తల్లిదండ్రులు మహా టీవీ రిపోర్టర్ మహేష్,చంద్రకళ, కోచ్, డైమండ్ అకాడమీ ఫౌండర్ మాశెట్టి దివ్యశ్రీ లను అభినందించారు. మనో మేధస్సుతో చిన్నారి కార్తికేయ, ఆంధ్ర రాష్ట్రానికి చెందిన నారా దేవాన్ష్ రికార్డు( 11:59 )ను బ్రేక్ చేస్తూ కేవలం 9 నిమిషాల 41 సెకండ్లలో 180బోర్డు ల పై చెక్ మేట్ లతో సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్ప డం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమన్నారు. 10 సంవత్సరాల మాస్టర్ కార్తికేయ చెస్ లో నూతన రికార్డు సృష్టించి నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించడం అభినందనీయమన్నారు. కార్తికేయ మేధో వికాసానికి పదును పెడుతూ ప్రపంచ రికార్డును నెలకొల్పటం సంతోషకరమన్నారు. రాబోయే రోజులలో కార్తికేయ ప్రపంచ స్థాయి గ్రాండ్ మాస్టర్ గా ఎదగా లని ఆకాంక్షించారు. లింక్ అత్యధిక రైస్ మిల్లులు కలిగిన ప్రాంతంగా మిర్యాలగూడ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిందని, ఇప్పుడు చిన్నారి కార్తికేయ రికార్డుతో మిర్యాలగూడ పేరు మరింత వాసికెక్కిం దన్నారు. ఈ సందర్భంగా డైమండ్ చెస్ అకాడమీ కోచ్ అంతర్జా తీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రాంతం నుండి మరింత మంది క్రీడాకారులను తయారు చేసి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి(డైమండ్) శ్రీనివాస్,కాంగ్రెస్ నాయ కులు మహబూబ్ అలీ బెజ్జం సాయి, సీనియర్ జర్నలిస్టులు ఖాజ హామీ దుద్దీన్, ఎండి అస్లాం, ప్రభ వెంకన్న, అయూబ్, మంద సైదులు,కె. రాంప్రసాద్, మనోజ్, వేణు ప్రసాద్ రెడ్డి, నక్క శ్రీనివాస్,జయరాజు నాగేందర్,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

### - బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి

**నాంపల్లి, మార్చి,25(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో నక్కసునంద ఫంక్షన్ హాల్ లో బీజేపి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహా అధ్యక్షతన బీజేపి మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు తప్ప మిగిలిన ఫలితాలు ఏ ఒక్కటి కూడా పూర్తి కాలేదని ఎద్దేవా వేశారు. ఇచ్చిన హామీలను నేరవేర్చనందుకు బీజేపి నాయకులు క్షేత్ర స్థాయిలో అర్హులైన లబ్ధిదారుల నుండి అర్జీలను స్వీకరించి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్ రెడ్డి, చిరుమామిల్ల గిరిబాబు, మంటీపల్లి శ్రీశైలం, పానగంటిమహేశ్, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, భాస్కర్ నాయక్, కాంతరెడ్డి, హరి సేటు, పంగ ఈశ్వర్, లక్ష్మయ్య, చందర్, శ్రీశైలం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





**చౌటుప్పల్, మార్చి 25 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి దేవి వారాల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం ను అంగరంగ వైభవంగా దేవస్థానం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షుడు నాగిల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, సభ్యులు ఎలక రాజు నాగరాజు చింతల ప్రభాకర్ రెడ్డి .కానుగు శేఖర్ ముదిరాజ్, బత్తుల శ్రీశైలం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్ గుప్తా, ఉప్పుగుల శ్రీనివాస్, ఆరుట్ల లింగస్వామి, నకరికంటి శ్రీశైలం, ఉదరి యాదయ్య,నల్ల గణేష్. బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఊదరి మారయ్య, గట్టు పవన్, మహేష్ గౌడ్ బాల్యం వెంకటాచలపతి, చిక్క నరసింహ,తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ అధ్వర్యంలో పోలీస్ ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు

**జిల్లా పోలీస్ శాఖ తరుపున ముస్లిం సోదరులకు, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు : జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**




**నల్గొండ మార్చి 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రంజాన్ మాసం పురస్కరించుకొని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పావర్ ఆద్వరయంలో పోలీస్ శాఖలో పని చేస్తున్న ముస్లిం సిబ్బందికి పోలీస్ ఆడిటోరియం నందు ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొనీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరుపున ముస్లిం సోదరీ, సోదరులకి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లిం పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ ఎంతో భక్తశ్రద్ధలతో నెల రోజుల పాటు ఉపవాసాలు చేస్తూన్నారని,రంజాన్ పండుగ సందర్భంగా ఈ సంవ్సరమంతా వారి వారి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషములతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ ఎస్పీ రమేష్, డియస్పి లు శివరాం రెడ్డి, రాజశేఖర్ రాజు, లక్ష్మి నారాయణ శ్రీనివాసులు,సిఐ లు, ఆర్.ఐలు యస్.ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, ముస్లిం,హిందూ మత పెద్దలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకట్ జన్మదిన వేడుకలు



**భువనగిరి,మార్చ్ 25(ప్రజాజ్యోతి)**భువనగిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకట్ జన్మదిన,వేడుకలను ఆయన స్వగృహం వద్ద కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా 9వ వార్డు ఎల్ బి నగర్ ఇంచార్జ్ బొంతల నర్సింగ్ రావు మరియు కార్యకర్తలు మాట్లాడుతూ అన్న అంటే నేనున్నానని ధైర్యంగా ముందుకు వచ్చి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో క్రియాశీలక పాత్ర వహిస్తూ,పేద ప్రజలకు అండగా ఉండే వ్యక్తి కూర వెంకట్ ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం కార్యకర్తల కొరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎల్ బి నగర్ నుండి భారీ మెజారిటీ తో కౌన్సిలర్ గా గెలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కిషోర్ దొనకొండ నర్సింహా,నిరుగొండ గోపాల్ మొగ్గు గంగాధర్ దశరథ, పసుపులేటి,సంతోష్ కొలుపుల గణేష్,రాసల సాయి కుమార్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్పీకర్ డిలైట్ అడ్మిషన్స్ ప్రారంభం

**చండూరు మార్చి 23 (ప్రజా జ్యోతి):** చండూర్ లో సాయిదుర్గ కాంప్లెక్స్ లోని ఇంగ్లీష్ లెక్చరర్ బొట్ట గిరి స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్సెస్ ప్రారంభం కానున్నాయి. ఈ క్లాసెస్ లో విజువల్ ప్రెజెంటేషన్, డైలీ ప్రాక్టీస్ సెషన్, పబ్లిక్ స్పీకింగ్, గ్రూప్ డిస్కషన్, డెబిట్స్, రోల్ ప్లే, పోస్టర్ ప్రజెంటేషన్స్, ఫ్లూయిన్సేషన్, డైలీ డైస్ ఎక్స్పీరియన్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, రీడ్ అండ్ రైట్ క్లాసెస్, హ్యాండ్ రైటింగ్ క్లాసెస్, మొదలైనవి.



# ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

**రామన్నపేట మార్చి 25 (ప్రజా జ్యోతి)** మండలంలోని ఎస్సీ కాలనీలో ఏండ్ల తరబడి నుంచి ఉన్న బాట మధ్యలో గోడని నిర్మించి ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోని తమకు తగిన న్యాయం చేయాలని బాధితులు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గురుకు శివ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో గాదె సురేష్, గాదె నరసింహ, గట్టు రాములు, గాదె యాదయ్య తదితరులు ఉన్నారు.



# దావతే ఇఫ్తార్ ను సమర్ధవంతంగా నిర్వహించాలి....!

## - అఖిలపక్ష సమావేశంలో సబ్ కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ, మార్చి 25, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ప్రభుత్వ దావతే ఇఫ్తార్ ను సమర్ధవంతంగా నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. మంగళవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన అఖిల పక్షం, ముస్లిం నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ జరిగే ప్రదేశం, తేదీ ముస్లిం నేతలు నిర్ణయించి తెలియజేయాలని కోరారు. మిర్యాలగూడ మండలం, పట్టణానికి రెండు లక్షలు, వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల,అడవిదేవులపల్లి మండలాలకు రూ. 50,000 చొప్పున ఇఫ్తార్ కు మంజూరయ్యాయని తెలిపారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు ఎన్. హరిబాబు, సురేష్, జవహర్, పుష్పలత, సీఐ సోమనర్సయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎంసిపిఐయు నాయకులు వస్ కుల మట్టయ్య, మాజీ కౌన్సిలర్లు ఎండి. జానీ, మొయిజ్, ఇలియాస్ లు పాల్గొన్నారు.

# 35 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న మునగాల పోలీసులు.



**మునగాల మార్చి 25 ప్రజా జ్యోతి): -**మునగాల మండలం ముద్దుల చెరువు స్టేజి వద్ద మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కోదాడ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ (ఏపీ 28 టి ఈ 87 17) నెంబరు గల వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వాహనం నిండా బియ్యం బస్తాలు ఉన్నట్లు గుర్తించామని, డ్రైవర్ను ప్రశ్నించగా ఇవి ప్రభుత్వ పంపిణీ బియ్యం అని తమ్మరబండపాలెం గ్రామానికి చెందిన రాయపూడి జానకి రాముడు ఇంటి వద్ద సిద్దిపేట టౌన్ కు చెందిన సంజయ్ అనే వ్యక్తి కి తీసుకెళ్తున్నట్లు డ్రైవర్ ఆకుల మహిపాల్ తండ్రి బాల నరసయ్య తెలిపినట్లు మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ప్రకృతి రత్న ఉగాది పురస్కారం అందుకున్న నడిగూడెం వాసి గోపయ్య



**నడిగూడెం, మార్చి 25 ,ప్రజా జ్యోతి:**ఎన్ టీ ఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో నడిగూడెం మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య (గోపి ) తెలుగు రాష్ట్రాల స్థాయి ప్రకృతి రత్న ఉగాది పురస్కారం అందుకున్నారు. బిళ్లపాటి గోవర్ధన్ రెడ్డి గోవర్ధనగిరి గోశాల సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథారిటీ చైర్మన్ శావాల దేవదత్ మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, పద్మశ్రీ యడ్లవల్లి వెంకటేశ్వరరావు, దక్షిణ భారత రాష్ట్రాల ప్రకృతి సాగు నిపుణులు టి. నాగరాజు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు గోపయ్య స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ పురస్కారం తీసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ప్రకృతి వ్యవసాయం చేయాలని తాను చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర కృషి ఫలితంగా ఈ పురస్కారం లభించిందన్నారు.ఈ కార్యక్రమం లో కుడుముల వెంకట్రాంరెడ్డి, బిళ్ళపాటి గోవర్ధన్ రెడ్డి, రంజాన్ రమేష్, తెలుగు రాష్ట్రాల నుండి అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఎస్సి హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ సీఈవో



**మిర్యాలగూడ, మార్చి 25, ( ప్రజాజ్యోతి ):-** మిర్యాలగూడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జడ్పి సిఇఓ ఎన్. ప్రేంకరణ్ రెడ్డి మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థినలను మెనూ ప్రకారం వడ్డీస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ ఎనిమిదో తరగతి విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కోసం అర్హత పరీక్ష రాయాలని దీంతో నాలుగేళ్ల పాటు సంవత్సరానికి 48,000 రూపాయలు వస్తుంటాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఇప్పటి వరకు జిల్లాలో 3000 మంది లబ్ది పొందారని తెలిపారు. విద్యార్థినిలు మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. జిల్లాలో ని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు పదో తరగతి వంద శాతం ఉత్తిర్నత 10/10 జిపిఎ సాధిస్తారన్నారు. ఆయన వెంట ఎవిస్డబ్లుఓ వెంకటకృష్ణ, హెచ్డబ్లుఓలు సావిత్ర, జానిమియా లున్నారు.

## మహిళా రైతు గ్రూపులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు.

**:-మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగరాజు.**

**మునగాల మార్చి 25 ప్రజా జ్యోతి):-** మునగాల మండలానికి ప్రత్యేకంగా వ్యవసాయంలో ఉపయోగించే ఒక డ్రోన్ పరికరాన్ని ఐదు లక్షల సబ్సిడీతో మహిళ గ్రూపు రైతులకు అందించడానికి అనుమతులు వచ్చాయని, ఒకే గ్రామానికి



చెందిన ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది మహిళ రైతులు ఒక గ్రూపుగా ఏర్పడి బ్యాంకు నుండి లోన్ తీసుకోవడం ద్వారా ఐదు లక్షల రూపాయల సబ్సిడీతో డ్రోన్ పరికరాన్నిపొంద వచ్చని , ఈ గ్రూపులో కచ్చితంగా డిగ్రీ పూర్తి చేసిన ఒక మహిళ ఉండాలని, సబ్సిడీతో డ్రోన్ పరికరం కావాల్సిన మహిళా రైతులు మరిన్ని వివరాలకు మునగాల మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో సంప్రదించాలని, మహిళా రైతులకు ట్రాక్టర్ తో నడిచే పొలంలో బోధలు గట్లు చేసే ఒక లక్ష ఇరవై వేల రూపాయల విలువగల యంత్రం సబ్సిడీతో ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మంగళవారం రోజున వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా ట్రాక్టర్ పనిముట్లకి ఒక దరఖాస్తు పవర్స్ ఫెయిర్ లకు ఆరు దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులను స్వీకరణ కార్యక్రమంలో కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు డి ఎల్లయ్య మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, భవాని, రేష్మ ,నాగు మరియు రైతులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలి



**రైస్ మిల్లర్ల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సానుకూలతతో ఉంటుంది**

**రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్టర్ లను సరిగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**రబీ ధాన్యం కొనుగోలు పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమావేశం**

**నల్గొండ మార్చి 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రబీ ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలు పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్ల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సానుకూలతతో ఉంటుందని, ముఖ్యంగా పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపు, పాత గన్ని బ్యాగుల సమస్య, ఎఫ్ సి ఐ , 67% ఈల్డింగ్ వంటి సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇందులో భాగంగా గడిచిన అక్టోబర్ నుండి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1400 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. తక్కిన బిల్లులను ప్రభుత్వం దశలవారీగా చెల్లిస్తోందని అప్పటివరకు వేచి ఉండాలని కోరారు. పాత గన్ని బ్యాగులకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని, ఇందుకుగాను రైస్ మిల్లుల వారిగా పాతగన్నీ బ్యాగుల సమాచారాన్ని సేకరించాలని ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల ఆధికారిని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్టర్ లను సరిగా నిర్వహించాలని, మిర్యాలగూడ ప్రాంతంలో వెంటనే కొనుగోళ్లు,అన్ లోడ్ ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం వచ్చినప్పుడు టెక్నికల్ పర్సన్ తో పాటు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. జిల్లా యంత్రాంగం తరఫున రైస్ మిల్లర్లకు పూర్తి సహకారం అందిస్తామని, అదేవిధంగా మిల్లర్లు సైతం వ్యవహరించాలని, ఎఫ్ సి ఐ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎవరిని ఉపేక్షించమని చెప్పారు. ధాన్యం కొనుగోలులో గత ఖరీఫ్ సీజన్లో జరిగిన చిన్న చిన్న లోపాలన్నింటిని అధిగమించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు ఖరీఫ్ లో



లాగే రబీలో సైతం సహకారం అందించాలని, ఏలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా ధాన్యాన్ని దించుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, 2022- 23 ఆక్షన్ ధాన్యం, ఫిలిప్పీన్స్ కు చెల్లించాల్సిన ధాన్యం డెలివరీ కచ్చితంగా ఇవ్వడం, ధాన్యం వాహనాలను తక్షణమే ఆన్ లోడ్ చేసుకుని వెంటనే పంపడం వంటివి చెయ్యాలని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ గత సీజన్లో ధాన్యం కొనుగోలు జిల్లాలో బాగా జరిగాయని, ఈసారి అదేవిధంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, మిల్లర్లు అన్ని రకాల ధాన్యాన్ని దించుకోవాలని కోరారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మరియు ఇన్చార్జి డిఎస్ఓ హరీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడారు. అంతకు ముందు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, భద్రాద్రి, మిర్యాలగూడ, చిట్యాల, హాలియా, నల్గొండ, దేవరకొండ, తదితర ప్రాంతాల రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం కోరినట్లుగా అన్ని రైస్ మిల్లులు బ్యాంకు గ్యారంటీని దాదాపు ఇచ్చాయని, గన్ని బ్యాగుల సమస్యను తీర్చాలని, పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ చార్జీలు చెల్లించాలని, టెండర్ ధాన్యం, తదితర విషయాలలో సహకరించాలని కోరారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించి, 6 గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు పరచాలి

**- జూలకంటి రంగారెడ్డి**

**మిర్యాలగూడ, మార్చి 25,( ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తు, ప్రజా సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు సిపిఎం మాజీ శాసనసభ్యుడు, రాష్ట్ర కార్యదర్శివర్ష సభ్యుడు జూలకంటి రంగారెడ్డి. మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూభారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల మొత్తం అన్ని గ్రామాల్లో, పట్టణ వార్డులలో, ప్రజా పోరు కార్యక్రమాలు నిర్వహించి ప్రజా సమస్యలుతెలుసుకోవడానికి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు.ఆ సర్వేలో వచ్చినటువంటిసమస్యలు పరిష్కారం కోసం ఈరోజు సిపిఎం ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో భారీ ర్యాలీ, మిర్యాలగూడ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు.గత 12 సంవత్సరాల నుండి నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయడం జరగలేదని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా తక్షణమే అర్హులైన పేదల అందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. మిర్యాలగూడ పట్టణం లో,ఆలగడప, కొత్తగూడెం, లావుడి తండా లలో నిర్మించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందించా లని, మౌలిక సదుపాయా లు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇళ్ల జాగాలు లేని పేదవాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి ప్రభుత్వ ఇల్లు జాగాలను కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాల ని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల్లో హామీ ఇచ్చిన టువంటి ఆత్మీయ భరోసా కార్యక్రమాన్ని భూమి లేనటువంటి పేదలకు అందరికీ అందించాలని అందులో ఎటువంటి నిబంధనలను విధించరా దని వారు కోరారు. ఇంకా రాష్ట్రంలో రుణమాఫీ, రైతు భరోసా పడనటు వంటి రైతులు చాలామంది ఉన్నారని ఏకకాలంలో వారందరికీ రుణమాఫీ రైతు భరోసా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకపోతే రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు చెప్పారు. ప్రస్తుతం ఎండాకాలం సీజన్లో వరి ధాన్యాలు అమ్ముతు న్నటువంటి రైతాంగానికి గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని తక్షణమే ప్రతి రైతుకు కింటాకు 2,800




గిట్టుబాటు ధర ఇవ్వాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆరు గోరింటల పథకాన్ని పూర్తిగా అమలు చేయాలని ప్రతి ఇంటికి ప్రతి సంక్షేమ పథకం అందాలని అందులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని వారి సందర్భంగా సూచించారు. మిర్యాల పట్టణంలో ఉన్నటువంటి డ్రైనేజ్ సమస్య ఎన్నో సంవత్స రాల నుండి పట్టిపీడి స్తుందని వాటిని వెంటనే పరిష్కారం చేయడం కోసం అధికార యంత్రాంగం మొత్తం కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. డంపింగ్ యార్డ్ నుంచి వేలవడుతున్నటు వంటి విషవాయువులు వలన చుట్టుపక్కల గ్రామాల వాళ్ళు తీవ్రమైన ఇబ్బంది పడ్డమే కాకుండా అనారోగ్యాల బారిన పడుతున్నారని దాని పరిష్కారం చేయడం కోసం మంత్రులు ప్రజాప్రతి నిధులు అధికారులు డంపింగ్ యార్డ్ ను సందర్శించి దానికి పరిష్కారం మార్గాన్ని కనుక్కోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. మిర్యాలగూడ పట్టణంలో బస్తి దవఖాన ఏర్పాటు చేసి ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు అందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు వేరే పల్లి వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, మరియు నాయకులు, గాదే పద్మమ్మ, తిరుపతి రామూర్తి, సత్యనారాయణ రావు,పిల్లుట్ల సైదులు,కోడిరెక్క మల్లయ్య,కందుకూరు రమేష్ బాబు, కన్నెగంటి రామకృష్ణ, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, నగేష్,ఆశీర్వాదం, అరుణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి వీపీఓ సేవలు వినియోగించుకోవాలి

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ మార్చి 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు,ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి విపీఓ సేవలు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. నల్లగొండ రూరల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి సందర్శించి మాట్లాడుతూ విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా ప్రజలు మెరుగైన సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. ప్రజలకు మరియు పోలీసులకు మధ్య సత్స%శీ%బంధాలు ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ సాధ్యం అవుతుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాల్లో కి కొత్తగా వచ్చే అనుమానుమనితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ అధికారికి అందించడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగ పడతాయని అన్నారు. గ్రామంలో ఏ యొక్క సమస్య ఉన్న విపిఓ కి తెలియజేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు సత్వరమే తీర్చడానికి కృషి చేయడం జరుగుతుందనీ అన్నారు. గ్రామాల్లో సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గాని మీసేజ్ ల ద్వారా గాని మీ యొక్క సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితులలో ఎవరికి సమాచారం అందించకూడదని అన్నారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకి అలవాటు పడకుండా ఉండాలని అన్నారు. ఎవరైనా గ్రామంలో గాంజా ఇతర మాదకద్రవ్యాలు క్రయ విక్రయాలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి 2 టౌన్ సిఐ రాఘవరావు, రూరల్ ఎస్ఐ సైదా బాబు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవ్యవస్థ పతనానికి కారణం ఎవరు?

మృగాలు వేటాడి తమ ఆకలిని తీర్చుకున్న తర్వాత శాంతిస్తాయి కాని అవినీతి అనే ఆకలి ఉన్న మనిషి అంత త్వరగా శాంతించడు. ఆఫీసుల్లో, రహదారుల కూడళ్లలో, ప్రార్థనా మందిరాల్లో అంతటా మనిషి మనిషిని వేటాడడం మనకు కనిపిస్తోంది. ఎన్నికల రాజకీయాల్లో కోట్ల రూపాయలు ప్రవహిస్తూనే ఉంటాయి. రాజకీయ పార్టీలకు నిధుల సమీకరణ ఎవరి ద్వారా చేయాలో బాగా తెలుసు. ముఖ్యంగా అధికారంలో ఉన్న పార్టీకి నిధుల సమీకరణకు అనేక మార్గాలు ఉంటాయి. ఎందుకంటే అన్ని వ్యవస్థలూ వారికి అనుకూలంగా పనిచేస్తాయి. హవాలా మార్గాలు దేశమంతటా విస్తృతంగా పనిచేస్తూనే ఉంటాయి. పార్లమెంట్‌లో కీలకమైన ఓటింగ్ జరిగినప్పుడు ప్రజాప్రతినిధులను ప్రలోభపరిచిన ఉదంతాలు, నిండు సభలో నోట్ల కట్టలు రెపరెపలాడిన సంఘటనలు ఎన్నో. ఈ దేశంలో పెద్ద నోట్ల రద్దు జరిగినప్పుడు కూడా డబ్బు ప్రవాహం ఆగనే లేదు. అప్పుడప్పుడూ ఆదాయపన్ను శాఖ, ఈడీ అధికారులు దాడులు చేసి కోట్ల రూపాయల నోట్ల కట్టలను ఏ మంత్రి పీఏ ఇంటిలోనో, ఏ అధికారి నివాసంలోనో పట్టుకున్నట్లు వార్తలు వస్తాయి. కాని ఇది కంటితుడుపు మాత్రమే. భారతదేశంలో అవినీతి సర్వాంతర్యామి. 62 శాతం మంది భారతీయులు తమ పనులకోసం ఎప్పుడో ఒకప్పుడు లంచాలు చెల్లించినవారేనని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. గత ఏడాది ఈ సంస్థ ప్రకటించిన నివేదిక ప్రకారం 180 దేశాల్లో భారతదేశం అవినీతి 96వ ర్యాంకును సాధించింది. స్కూలు అడ్మిషన్ల నుంచి సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలు వరకూ ఏ రంగమూ అవినీతికి మినహాయింపు కాదని, లైసెన్స్‌రాజ్ రద్దయినా ఈ దేశంలో ప్రైవేట్ రంగం అత్యధికంగా ప్రభుత్వ రంగంలో పెద్దల చుట్టూ తిరగాల్సి వస్తోందని అందరికీ తెలుసు. 'భారత దేశంలో ఏ బడా ప్రైవేట్ సంస్థ ప్రభుత్వ ప్రాపకం లేకుండా ఎదిగిందో చెప్పండి'. అని కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి ఒక సందర్భంలో ప్రశ్నించారు. భారత దేశంలో ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం ఎంత బలంగా వేళ్లూనికొని ఉన్నదో రాజకీయ నాయకుల కంటే ఎవరికి ఎక్కువ తెలుసు? ఈ నేపథ్యంలో గతవారం ఢిల్లీ హై కోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్లకట్టలు దొరికాయని వార్తలు రావడం పెద్దగా ఆశ్చర్యం కలిగించదు. న్యాయమూర్తులు సంపాదనకు అతీతులని ఈ దేశంలో ఎంతమంది విశ్వసిస్తున్నారు? న్యాయమూర్తులను ప్రలోభపెట్టి తీర్పులను అనుకూలంగా తెప్పించుకునేందుకు, లేదా కేసులను వాయిదా వేయించుకునేందుకు నిరంతర ప్రయత్నాలు చేసేవాళ్లు నిరంతరం ఎక్కడో ఒకచోట తటస్థిస్తూనే ఉంటారు. 'న్యాయమూర్తులేమీ దేవతలు కాదు, వారు కూడా ఇదే సమాజంలో భాగం' అని ప్రముఖ న్యాయవాది రాంజెత్మలానీ ఒక సందర్భంలో చెప్పారు. న్యాయవ్యవస్థ లోపాల గురించి అనేక రచనలు వచ్చాయి. రావి శాస్త్రి న్యాయవ్యవస్థలో కుళ్లును బట్టబయలు చేశారు. 'కోర్టు అంటే ఏమిటో తెలుసా.. అదొక పెద్ద అడవి. అడవిలోకి వచ్చినవాడిదే పొరపాటు కాని మనది కాదు. అక్కడ హైనాల వంటి పెద్ద పెద్ద జంతువులుంటాయి. జాగ్రత్తగా ఉండకపోతే అవి మననే తినేస్తాయి..' అని రావి శాస్త్రి రచించిన 'మాయ' అనే కథలో న్యాయస్థానాల గురించి అభివర్ణిస్తారు. 'ప్లీడరు బాబూ సెప్తున్నా విను. ఏ మనిషీ మంచోడని ఎవరు చెప్పినా నేను నమ్మను.ఈ లోకంలో డబ్బా యాపారం తప్ప మరేటీ లేదు' అని ముత్యాలమ్మ అనే సారా అమ్ముకునే స్త్రీ ద్వారా ఆయన చెప్పిస్తారు. న్యాయమూర్తుల్లో ఎంత శాతం మంది అవినీతిపరులో అన్న విషయంపై చాలా కాలంగా చర్చ జరుగుతూనే ఉన్నది. సుప్రీంకోర్టు, హై కోర్టు న్యాయమూర్తుల్లో 50 శాతం మంది అవినీతిపరులేనని సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న మార్కండేయ కట్జూ కూడా ఒకప్పుడు వ్యాఖ్యానించారు. మార్కండేయ కట్జూ కూడా యశ్వంత్ వర్మ మాదిరే అలహాబాద్‌కు చెందినవారే. అలహాబాద్ హై కోర్టులో తీవ్ర అవినీతికి పాల్పడుతున్న న్యాయమూర్తుల జాబితాను తాను అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లహోటీకి ఇచ్చానని, కాని ఆయన ఏ చర్యా తీసుకోలేదని ఖట్జూ వెల్లడించారు. తాను వారి అవినీతి గురించి సాక్ష్యాధారాలతో సహా బయటపెడతానని ఖట్జూ అన్నప్పుడు అలా చేయవద్దని జస్టిస్ లహోటీ ఆయనను బతిమిలాడారు. 'దయచేసి అలా చేయకండి. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి మనమే ప్రచారం చేస్తే రాజకీయ నాయకులు దాన్ని తమకు అనువుగా వాడుకుంటారు. జాతీయ జ్యుడిషియల్ కమిషన్‌ను నియమిస్తారు.' అని జస్టిస్ లహోటీ ఆయనను అభ్యర్థించారు. అవినీతిపరులైన ఆ న్యాయమూర్తుల్లో కొందరిని బదిలీ చేసి ఊరుకున్నారు. ఇప్పుడు జస్టిస్ యశ్వంత్ వర్మ విషయంలో అదే జరిగింది. అసలు న్యాయవ్యవస్థలో ఉన్న బలహీనతలను అధికారంలో ఉన్నవారు వాడుకొననిది ఎప్పుడు? అధికారంలో ఉన్న ప్రతి ప్రభుత్వం న్యాయవ్యవస్థ తనకు అనుకూలంగా ఉండాలనే భావిస్తుంది.దీన్ని ప్రతిఘటించి తన స్వతంత్రతను కాపాడుకునే ప్రయత్నాలు చేసిన, ప్రభుత్వాలు తప్పు చేస్తే నిలదీసిన న్యాయమూర్తులు లేకపోలేదు. న్యాయమూర్తుల నియామకాల్లో రాజకీయ జోక్యం ఉండరాదని తొలి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కానియా నెహ్రూకు లేఖ రాసి స్పష్టం చేశారు. 1994లో జస్టిస్ వెంకటాచలయ్య పదవీవిరమణ తర్వాత ప్రభుత్వాలను బలంగా ప్రశ్నించే ప్రధాన న్యాయమూర్తులు అడపాదడపా మాత్రమే ప్రత్యక్షమవుతున్నారు. క్రమంగా న్యాయవ్యవస్థ బలహీనపడుతున్నదనే అభిప్రాయం సర్వత్రా ఏర్పడుతోంది. ఢిల్లీ హై కోర్టు న్యాయమూర్తి నివాసంలో డబ్బులు దొరకడం గురించి అనేక కథనాలు వచ్చినప్పటికీ ఎక్కడా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. అదంతా ఆయన ఊళ్లో లేనప్పుడు జరిగిన కుట్ర అని, దీని వెనుక పెద్ద రాజకీయ వ్యూహం ఉన్నదని వాదించేవారు కూడా ఉన్నారు. అత్యంత శక్తివంతమైన ఢిల్లీ హై కోర్టు, కొలీజియంపై అలహాబాద్‌కు చెందిన న్యాయమూర్తుల పట్టు ఉన్నదని, దాన్ని సడలించేందుకే ఈ ఉదంతం జరిగిందని ఒక సీనియర్ న్యాయవాది చెప్పారు. ఏది ఏమైనా ఈ ఉదంతంతో ప్రభుత్వానికి న్యాయవ్యవస్థపై పట్టు బిగించే అవకాశం లభించిందని మాజీ న్యాయమూర్తి ఒకరు అన్నారు. గతంలో జస్టిస్ లహోటీ భయపడినట్లే జాతీయ జ్యుడిషియల్ కమిషన్ నియామకానికి మరోసారి ప్రభుత్వం ప్రయత్నించేందుకు రంగం సిద్ధమవుతున్నదేవె ా? న్యాయ వ్యవస్థ తీవ్రంగా అప్రతిష్ఠపాలయినప్పుడు దాన్ని సరిదిద్ది న్యాయమూర్తుల నియామకాన్ని ఒక స్వతంత్ర సంస్థకు అప్పజెప్పేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజలు హర్షించవచ్చు.

## ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను పరిశీలన

**-పౌర సరఫరాల శాఖ జాయింట్ సెక్రటరీ ప్రియాంక అలా**



**హుజూర్ నగర్, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** పట్టణంలో ఈనెల 30 వ తారీఖు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులో పేర్లు ఉన్నా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి విచేస్తున్న సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ జాయింట్ సెక్రటరీ ప్రియాంక అలా పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరికి జిల్లా కలెక్టర్ సభా ఏర్పాట్లపై, హెలిప్యాడ్ స్థలం, వి ఐ పి ల పార్కింగ్, సభకి వచ్చే ప్రజలకి ఏర్పాటు చేసిన పార్కింగ్ లను చూపించి వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, డి యమ్ ప్రసాద్, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**-ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు**

**-మునగాల ఎస్ఐ బి. ప్రవీణ్ కుమార్**

**మునగాల మార్చి 25 ప్రజా జ్యోతి):**-అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం పట్టుకున్నట్లు మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే మంగళవారం ఉదయం సుమారు 04:30 గంటలకు కొండ వీరయ్య తండ్రి చుక్కయ్య, ఓనర్ మేకరబోయిన ఉప్పయ్య లు వారి యొక్క ఏపీ-24-ఏవి-8007, ట్రక్కు నెంబర్ ఏపీ-24-ఏవి-8006 నెంబర్ గల ట్రాక్టర్ లో ఉంద్రు గోండ గ్రామ శివారులో పాలేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను రేపాల గ్రామం తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది, అదే విధముగా మద్యాహనం సుమారు 1:30 గంటలకు మల్లెల శ్రీను తండ్రి పిచ్చయ్య, మరియు కత్తి గోపి తండ్రి శివయ్య ఇద్దరు వారి యొక్క టీజీ-29-టి-2305, ట్రక్కు నెంబర్ టీజీ-29-టీ-2306 నెంబర్ గల ట్రాక్టర్ లో కోదాడ మండలం కొత్తగూడెం గ్రామ శివారులో పాలేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను మునగాల గ్రామం తరలిస్తుండగా పట్టుకొని రెండు ట్రాక్టర్ల పై అక్రమ ఇసుక రవాణా కేసు నమోదు చేయడం జరిగిందని మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఉత్తం దంపతులను విమర్శించే స్థాయి కేటీఆర్ కి లేదు.

**:-నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఖబర్దార్ కేటీఆర్.**

**:-మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి.**



**మునగాల మార్చి 25 ప్రజా జ్యోతి):**-తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు, పద్మావతి రెడ్డి లనువిమర్శించే హక్కు మీకు లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఒళ్ళు దగ్గర పెట్టు కుని జాగ్రత్తగా మాట్లాడాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి అన్నారు. సూర్యాపేట లో టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూరాష్ట్ర ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పైన తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని నీతి నిజాయితీగా గత 30 సంవత్సరాల నుండి అవినీతి మచ్చ లేకుండా అధికారం ఉన్నా లేక లేకున్నా ఓడిపోయిన ప్రజల కోసం నియోజకవర్గాల అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చి సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు, ఆర్ అండ్ బి రోడ్లు, నూతన రేషన్ కార్డులు,లిఫ్ట్ ఇరిగేషన్లు, రెసిడెన్షియల్ స్కూల్స్, విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాలు తాగునీరు సాగునీరు కోసం వేల కోట్ల రూపాయలునిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తులను విమర్శిస్తే బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతున్నారు. గెలిచిన 15 నెలల్లోనే, రెండు నియోజకవర్గాలకు, కొన్ని వందల కోట్ల రూపాయలు మంజూరు చేసి సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు తాగునీరు సమస్యలు, నూతన ప్రభుత్వ భవనాలు, బీ టీ రోడ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, బ్రిడ్జిలు, మంజూరు లాంటి, పరిష్కారానికి కృషి చేసి మండలాన్ని, నియోజకవర్గన్నీ అభివృద్ధి పథంలో నడుపుతున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతిలను, విమర్శిస్తే ఖబర్దార్ కేటీఆర్, అంటూ, మరొక్కసారి ఉత్తం దంపతుల మీద విమర్శలు, చేసినట్లయితే, బిఆర్ఎస్ నాయకులను తరిమికొడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటయ్య, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, సామేలు, గ్రామశాఖ అధ్యక్షులు, కొమ్ము ఈదా రావు, పనస శంకర్,యూత్ కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి, చిర్రా శ్రీను, చింతకాయల నాగరాజు, సైదిరెడ్డి, మండవ శ్రీను, యువజన నాయకులు, పాషా, జిల్లేపల్లి రమేష్,నవీన్ ,వీరబాబు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.